**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.07.12.2018.**

# <u>మహిళపట్ల అసభ్యంగా ప్రవర్తించి, కొట్టిన కేసులో నలుగురు నిందితులకు జరిమానా విధించిన న్యాయస్తానం</u>

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని నున్న పోలీస్‌స్టేషన్‌లో **నమోదైన క్రైం.నెం.209/2017 సెక్షన్ 323, 354 రెడ్ విత్ 34 ఐ.పి.సి.** కేసులో నిందితులైన విజయవాడ, నున్న, పాతపాడుకు చెందిన 1) కొమరవల్లి ప్రసాద్(46), 2) కొమరవల్లి దినేష్(23), 3) కొమరవల్లి బసవయ్య(40), 4) మందా కోటయ్య(61)లపై ది.07.12.2018న 4వ అదనపు ఛీస్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టులో నేరం రుజువైనందున నలుగురు నిందితులకు ఒక్కొక్కరికి రూ.1,000 జరిమానా విధిస్తూ న్యాయస్థానం తీర్పునివ్వడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి నున్న, పాతపాడుకు చెందిన కొట చిన్న అమ్మాయి అనుఆమె కూలిపనులు చేయుచుండగా, కూలి పనులు చేయుటకు వాడు పనుముట్లను కొమరవల్లి ప్రసాద్‌కు ఇవ్వగా ది.22.05.2017న మధ్యహ్నం 3 గంటల సమయంలో కొమరవల్లి ప్రసాద్ ఆమె ఇంటికి రాగా చిన్నఅమ్మాయి ఇచ్చినటువంటి పనుముట్ల గురించి అడుగగా వెంటనే ప్రసాద్ ఆమెను దుర్భాషలు అడి తనబందువులైన దినేష్, బసవయ్య మరియు కోటయ్యలతో కలసి అమె పట్ల అసభ్యంగా ప్రవర్తించి కొట్టడం జరిగింది.

ఈ నేపథ్యంలో జరిగిన సంఘటనపై కోట చిన్న అమ్మాయి ఇచ్చిన ఫిర్యాదు మేరకు నున్న పోలీస్‌స్టేషన్ డబ్ల్యూ.హెచ్.సి శ్రీమతి డి.పద్మావతి గారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి నిందితులైన విజయవాడ, నున్న, పాతపాడుకు చెందిన 1) కొమరవల్లి ప్రసాద్(46), 2) కొమరవల్లి దినేష్(23), 3) కొమరవల్లి బసవయ్య(40), 4) మందా కోటయ్య(61)లను, ది.23.05.2017న అరెస్ట్ చేయడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి ఏపిపి శ్రీమతి వి.ఎల్.వి.హిమబిందు గారు వాదనల మేరకు ఏడుగురు సాక్షులను విచారించగా నిందితులైన విజయవాడ, నున్న, పాతపాడుకు చెందిన 1) కొమరవల్లి ప్రసాద్(46), 2) కొమరవల్లి దినేష్(23), 3) కొమరవల్లి బసవయ్య(40), 4) మందా కోటయ్య(61)లపై న్యాయ స్థానంలో నేరం రుజువు కావడంతో 4వ అదనపు ఛీస్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు జడ్జి శ్రీమతి యు.ఇందిరాప్రియదర్శిని గారు, ది.07.12.18న నిందితులకు ఒక్కొక్కరికి రూ.1,000 జరిమానా విధిస్తూ న్యాయస్థానం తీర్పునివ్వడం జరిగింది.

---xx---